ప్రజాశక్తి

గురువారం 13 ఫిబ్రవరి 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





డ్రగ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు: నగరం వెంకటేశ్వరపురం ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో బుధవారం నాడు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతపేట ఇన్స్పెక్టర్ దశరథ రామారావు, సరోదయ రెడ్డి ప్రిన్సిపాల్ నిర్మల్ కుమార్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మహేంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్మల్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మత్తు పదార్థాలు ఎక్కువగా వాడుతున్న వ్యక్తిలో యువత ఉండటం చాలా బాధాకరమన్నారు. అంతరం మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలి అని సమాజంలో ప్రతి ఒక్కరికి యువత ద్వారా వాటిని ఉపయోగిస్తే వచ్చే ఆరోగ్య సమస్యలు పై అవగాహన కల్పించాలన్నారు. శరవణ, కవిత పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కార్పొ'రేటు' వ్యాపారాలు..!

- రోడ్ల పక్కన నేతలు చిల్లర బిజినెస్
- సాధారణ వ్యక్తులపై జులుం.. పలుకుబడి ఉంటే మౌనం
- కార్పొరేషన్ అధికారుల తీరిది

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కొందరు కార్పొరేటర్లు, చోటా నాయకులు రోడ్ల పక్కన చిల్లర వ్యాపారాలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. మున్సిపాలిటీ, దేవాదాయ, ఇతర స్థలాల్లో పక్కా షాపులు ఏర్పాట్లు చేసేస్తున్నారు. నిరుపేదలు చిన్నచిన్న బుట్టలు, బండ్లపై చిరువ్యాపారాలు చేసుకుంటే నిబంధనలు పాటించే కార్పొరేషన్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తుల జోలికి వెళ్లడం లేదు. ఇక్కడ పర్మినెంట్ షాపులు ఏర్పాటు చేసి, కొందరు నేతలు, కార్పొరేటర్లు జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇది తమ నాయకులు, కార్యకర్తలకు జీవన భృతి అని చెబుతూ, వారినీ వదలడం లేదు. అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు ఇద్దరు ఇందులో బాగస్వాములు అవుతున్నారు. ఇక్కడ వ్యాపారులు చేస్తున్నవారు మాత్రం దినదినగండంగా జీవిస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు జోక్యం చేసుకొని స్థలం ఉంటే చిన్న చిన్న షాపులు నిర్మాణం చేసి, అద్దెలకు ఇస్తే అటు కార్పొరేషన్కు ఆదాయం, ఇటు వ్యాపారులకు ధైర్యంగా ఉంటుందని కొందరు అంటున్నారు. ఇవి జరగకుండా రాజకీయ పలుకు బడితో కొందరు రాజకీయాలు చేస్తున్నారు..



ఎన్టీఆర్ పార్కు వెనుక వైపు పర్మినెంట్ నిర్మాణాలు దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఉదయం, సాయంత్రం ప్రధాన రహదారుల్లో వాహనాలు వెళ్లాలంటే హడలి పోతున్నారు. ఎక్కడా పార్కింగ్ స్థలాల్లేవు. కనీసం అంబులెన్స్కు కూడా క్లియరెన్స్ ఇవ్వలేని పరిస్థితులున్నాయి. ట్రంకురోడ్డు, మినీబైపాస్రోడ్డు, మైపాడు, కృష్ణపట్నం పోర్టు రోడ్డు .దాదాపు అన్ని ప్రధాన రహదారుల్లో ఇదే పరిస్థితులు నెల కొన్నాయి. ఒకప్పుడు రాజకీయ నేతలు ఒత్తిడితో మనకెందుకులే అని కళ్లుమూసుకున్న కార్పొరేషన్, పోలీసుల నిర్లక్ష్యానికి ఇప్పుడు నగర ప్రజలు నానా ఇబ్బందులు పడుతోన్న విషయం తెలిసిందే. కార్పొరేషన్ స్థలాలు, రోడ్లు, ఏ ఒక్కటీ వదలడం లేదు. గత వైసిపి ప్రభుత్వంలో కొందరు కార్పొరేటర్ల నాయకులు, ఇప్పుడు టిడిపిలో కొందరు కార్పొరేటర్లు, చోటా నాయకులు ఈ దందా నడుపుతున్నారు. దేవాదాయ, ఆర్ అండ్‌బి రోడ్లు, మున్సిపాలిటీ రోడ్లు, స్థలాలను వీరే లీజులకు ఇచ్చేస్తున్నారు. కొందరు నెల నెల మామూళ్లు, మరికొందరు ఒకేసారి పెద్ద నగదు జేబుల్లో వేసుకుంటున్నారు. ఎవరైనా అధికారులు వస్తే పెద్ద నేతల పేర్లు చెప్పి భయపెడుతున్నారు. కార్పొరేషన్, పోలీసు అధికారులు మాకెందుకు అనే ధోరణిలో ఉంటున్నారు. దీంతో కొందరు వ్యాపారులు, అధికారపార్టీ నేతలు మరింత రెచ్చిపోతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే మున్సిపాలిటీ రోడ్లు మరింత కుచించుకుపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి...

రోడ్డుపక్కన నేతలు చిల్లర వ్యాపారం..!

నెల్లూరు నగరంలోని ప్రధాన పార్కులు, రోడ్లు, స్థలాల్లో అధికార, ప్రతిపక్షనేతల జోక్యంతో పక్కా షాపులు వెలిసిపోతున్నాయి. ప్రధానంగా మినీబైపాస్రోడ్డు ప్రాంతంలో దేవాదాయ స్థలం పక్కనే ఉన్న మార్జిన్ స్థలాన్ని అప్పట్లో కొందరు వైసిపి నేతలు లీజుకు ఇచ్చి భారీగా నగదు తీసుకున్నారనే విమర్శలున్నాయి. ఇటీవల టిడిపి నేతలు మరికొందరికి లీజ్కు ఇచ్చి పెద్ద మొత్తంలో కాజేశారు. ఇక్కడ పెద్ద వ్యాపారంగా చికెన్, పాయా షాపులు వెలిసి నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులే. వివేకానంద పార్క్ వద్ద పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలం మొత్తం ఆక్రమణ చేశారు. కొందరు నేతలు హామీ ఇవ్వడంతో వీరికి వీరే లీజులు ఇచ్చుకుంటున్నారు. పార్కుకు వచ్చే జనంకు స్థలం లేకపోవడంతో రోడ్లపై వాహనాలు నిలిపేస్తున్నారు. రోజు జనంకు, అక్కడ వ్యాపారులకు వివాదాలు జరుగుతున్నాయి. అధికారపార్టీ నేతల ప్రోత్సాహంతో పెద్ద ఎత్తున షాపులు వెలిశాయని తెలుస్తోంది. ఎన్టీఆర్ పార్కు వెనుక వైపు అన్నమయ్య సర్కిల్ వద్ద అధికారపార్టీ నేతలు మున్సిపాలిటీ స్థలం లీజుకు ఇవ్వడంతో ఇక్కడ పక్కా షాపులే వెలిశాయి. రోడ్లపై వాహనాలు పెట్టిన నిత్యం ట్రాఫిక్తో జనం ఇబ్బందులు పడుతున్నారు. రాజరాజేశ్వరి దేవాలయ ఎదురుగా నిన్నటి వరకు చెక్కబండ్లపై వ్యాపారులు చేసిన వారు., ఇప్పుడు పర్మినెంట్ షెడ్లు వేశారు. ట్రంకురోడ్డు కావడం, రోడ్లపై వాహనాలు పెట్టడంతో జనం గగ్గోలు పెడుతున్నారు. ఇలా నగరంలోని అనేక ప్రాంతాల్లో అప్పుడు, ఇప్పుడు అధికారపార్టీ నేతలు ప్రభుత్వ స్థలాలు వీరే లీజులకు ఇచ్చేసి జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం స్థలం ఉంటే కార్పొరేషన్ అధికారులు చిన్నపాటి షెడ్లు ఏర్పాటు చేసి, వ్యాపారులకు లీజుకు ఇస్తే కార్పొరేషన్కు ఆదాయంతోపాటు, వ్యాపారులకు ధైర్యం ఉంటుంది. అలా కాకుండా రాజకీయ పలుకుబడికి భయపడి మౌనంగా ఉండడంతో చోటా నాయకులు చిల్లర వ్యాపారాలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నగరాభివృద్ధి కోసం అటు అదికారులు, ఇటు రాజకీయ నాయకులు ఆలోచన చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.



వివేకానంద పార్కు వద్ద మొత్తం అక్రమించిన దృశ్యం

ప్రజలు ఇబ్బంది పడుతున్నారు..

రమేష్, వాకర్స్ అసోసియేషన్ నాయకులు

ప్రధానంగా మినీ బైపాస్రోడ్లోని ఎన్టీఆర్పార్క్, వివేకానంద పార్కు పరిసరాల్లో ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. పార్కుకు వచ్చేవారు కాని, వ్యాయామం కోసం వచ్చే వారు కనీసం వాహనాలు పెట్టుకోడానికి స్థలం లేదు. మొత్తం ఆక్రమించి మాదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా చేస్తే పార్కులు ఏర్పాటు చేసిన ఉద్దేశం దెబ్బతింటుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలోచన చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలి.

కార్పొరేటర్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

14న రౌండ్ టేబుల్ సమావేశాలు - 20న భారీ ప్రదర్శన, ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రూ. 50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్ బడా కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని జిల్లా సిపిఎం కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. బుధవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్లో సిపిఎం జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వల్ల కష్టజీవులకు, పేదలకు పెద్దగా వరిగిందేమీ లేదన్నారు. విద్యా, వైద్య రంగానికి సైతం బడ్జెట్ కేటాయింపులో సరైన నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజావ్యతిరేక బడ్జెట్ను వ్యతిరేకిస్తూ వామ పక్షపార్టీలు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందులో భాగంగా నగరంలో 14న కలిసొచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశాలు, 20న, జిల్లావ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే విధంగా ఉందని, ముఖ్యంగా రూ.12 లక్షల వరకు ఇన్కమ్టాక్స్ రాయితీ కల్పిస్తున్నామని ఊదరగొడుతూ ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నిరసన కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.పి.నరసింహా, ఎం.వి.రమణ పాల్గొన్నారు.

40 మంది వైసిపి కార్పొరేటర్లకు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-నెల్లూరు: నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక సమయంలో వైసిపి బలపరిచిన అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలంటూ ఆ పార్టీ నాయకత్వం వైసిపి గుర్తుపై పోటీ చేసి గెలుపొందిన వైసిపి కార్పొరేటర్లకు విప్ జారీ చేసింది. అయితే పార్టీ జారీ చేసిన విప్ను ఉల్లంఘించి డిప్యూటీ మేయర్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ నిలిచిన తహసీన్కు ఓట్లు వేసి వైసిపి అభ్యర్థి పరాజయానికి కారణమైన 40 మంది కార్పొరేటర్లపై 91వ రాజ్యాంగ సవరణ ప్రకారం పార్టీ పిరాయింపు చట్టాన్ని అనుసరించి చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ నగర ఇన్చార్జ్ ఎంఎల్సి పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి, వైసిపి విప్ ఊటుకూరు నాగార్జున జాయింట్ కలెక్టర్ కార్తీక్కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విప్ ఉల్లంఘనకు పాల్పడిన 40 మంది డిప్యూటీ మేయర్ ఎన్నిక కార్యక్రమానికి గైర్హాజరైన నగర మేయర్ పొట్లూరి స్రవంతి, 38వ డివిజన్ కార్పొరేటర్ దాసరి అమృత, నగర డిప్యూటీ మేయర్ రూప్కుమార్యాదవ్, ఇటీవల డిప్యూటీ మేయర్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన తహసీన్కు సైతం నోటీసులు అందజేశారు. వైసిపి పార్టీ గుర్తుపై పోటీ చేసి గెలుపొందిన వారు ఆ పార్టీ బలపరిచిన వ్యక్తికి ఓటు వేయకుండా వ్యతిరేక వర్గానికి ఓటు వేసినందుకు చట్టపరమైన చర్యలు తీసుకొనే విధంగా వైసిపి లీగల్ టీమ్ ప్రొసీజర్లను నిమగ్నమైఉంది. ఇలా ఉంటే ప్రిసైడింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ కార్తీక్ నుంచి నోటీసులు అందుకున్న కార్పొరేటర్లు సమాధానం ఏ విధంగా తెలియజేయాలో న్యాయనిపుణులతో చర్చించేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే నోటీసులు అందుకున్న కార్పొరేటర్లు కోర్టుకు వెళ్ళి స్టే తీసుకొస్తారా.. లేక వైసిపి నాయకులు ఫిర్యాదుకు అనుకూలంగా జిల్లా అధికారులు నిర్ణయం తీసుకోని కార్పొరేటర్లపై అనర్హత వేటు వేసి కౌన్సిల్ రద్దు చేసి ప్రత్యేక అధికారి పాలన సాగించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కందుకూరు : 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం కందుకూరు ఆటో యూనియన్, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు జరిగింది. కందుకూరు ఏరియా హాస్పిటల్ వద్ద కార్యక్రమం కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రజలను తీసుకెళ్లొద్దని, సెల్ఫోన్తో డ్రైవింగ్ చేయరాదని సూచించారు.కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు.



ముఖ్యమంత్రికి సమస్యలు వివరిస్తాం..

ప్రజాశక్తి- కందుకూరు : ఈనెల 15న కందుకూరు వస్తున్న సిఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి అభివద్ధి మండలి ఆధ్వర్యంలో పలు సమస్యలను తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామని, మాజీ ఎంయల్ఏ దివి శివరాం తెలిపారు.శివరాం ఇంట్లో బుధవారం అభివృద్ధి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశ నిర్ణయాలను విలేకర్లకు వివరించారు. కందుకూరు నియో జకవర్గాన్ని నెల్లూరు జిల్లా నుంచి ప్రకాశం జిల్లాలో కలుపు తానని గతంలో చంద్రబాబునాయుడు హామీ ఇచ్చి ఉన్నారని, దానిని అమలు చేయాలని చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం అందజేస్తామన్నారు.కందుకూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో పెట్రోలు బంకుకు గత ప్రభుత్వం స్థలం కేటాయించారని దానిలో ఇప్పుడు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తూ ఉన్నారని అక్కడ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసినట్లయితే ప్రజలు నానా అవస్థలు పడతారు. అక్కడ పెట్రోల్ బంకును ఏర్పాటు చేయకుండా నిలుపుదల చేయాలని చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం అందిస్తామన్నారు. అభివృద్ధి మండలి సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, పాలేటి కోటేశ్వరరావు. పి ప్రభాకర్,పులిచెర్ల సుబ్బారెడ్డి,చింతరబోయిన నరేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దివి శివరాం

జెఇఇ మెయిన్స్‌లో

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కందుకూరు : జెఇఇ 2025 మెయిన్స్ ఫలితాలలో కందుకూరు బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ పర్సన్ టైల్స్ సాధించారు. అద్భుత ప్రతిభ కనపరిచిన వారిలో విష్ణు ప్రియ 99.09 ,జబీర్ సుల్తాన్ 98.6, హర్షిత 93.2,.భవిత 88.25,జాహ్నవి 88.23, మణిదీప్ 87.98,జస్విన్ 87.49 ,షబానా 86.51, సాయి వర్షిత 83.6,పార్థు 82.51,పర్వాని 81.99,వైష్ణవి 81.23లు మంచి ప్రతిభ చూపారు.అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులను, అధ్యాపక సిబ్బందిని. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు ప్రత్యేకంగా అభినందించారు.



పిడిఎస్‌యు విలీన సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : శాస్త్రీయ విద్యాసాధన కోసం గత 50 ఏళ్లుగా తిరుగులేని పోరాటం చేస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) 2013లో ఏర్పడిన చిలికల వల్ల రెండుగా ఏర్పడి, ఆంధ్ర రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమం చేస్తుందని,మళ్లీ ఆ రెండు ఇప్పుడు రెండు సంస్థలు చర్చించుకుని ఈనెల 14న నెల్లూరు నగరంలో ఏకం కాబోతున్నాయని, విలీన సభను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్యామ్ కోరారు. సభలకు సంబంధించిన గోడపత్రికను బుధవారం కందుకూరులో ఆయన ఆవిష్కరించారు. పిడిఎస్‌యు నాయకులు వెంకట్రావు, మనోహర్, నాగరాజు, దిలీప్, సుబ్బు ఉన్నారు.

14న కిసాన్ మేళా

ప్రజాశక్తి-నెల్లూరు : ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈనెల 14న నగరంలోని ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధనా స్థానంలో కిసాన్ మేళాను నిర్వహించనున్నట్లు తిరుపతి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సుమతి తెలిపారు.బుధవారం నగరంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత –లాభసాటి వ్యవసాయం అనే ప్రధాన అంశంతో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా నగరంలోని ఆకుతోట సమీపంలో గల వ్యవసాయ పరిశోధన స్థానంలో కిసాన్ మేళాను ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. ఈ కిసాన్ మేళాలో ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించేందుకు 60 స్టాళ్లతో వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు.

హత్య కేసులో

ఎనిమిది మంది నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని నవాబుపేట పోలీసు స్టేషన్ పరిధిలోని ఉడ్‌హౌస్ సంఘం ప్రాంతంలో ఈనెల 8న జరిగిన ఓ హత్యకేసుకు సంబంధించి దోనిపర్తి అజయ్‌కుమార్, మురుగన్ అజిత్, తచ్చంగౌడ్ శివకుమార్, అలిజింగ్ ఉదయకిరణ్, వింజమూరు సురేంద్ర అలియాస్ సూరి, కురుగుంట్ల పవన్‌కుమార్, కొట్టె రమేష్, గణపం మనోజ్‌కుమార్ అనే 8 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్య చేసేందుకు నిందితులు విని యోగించిన మరణాయుధాలను, హత్య చేసే సమయంలో నిందితులు పారిపోయేందుకు వినియోగించిన స్కూటర్లను పోలీసులు సీజ్ చేశారు. బుధవారం నగర డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి పి.సింధుప్రియ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి హత్యకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. డిఎస్‌పి పి.సింధుప్రియ మీడియాతో మాట్లాడుతూ 8న నవాబుపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఉడ్‌హౌస్ సంఘం ప్రాంతంలో హత్య జరిగినట్లు మృతుడి తల్లి కోడూరు వెళాంగిణి ఫిర్యాదు చేసిందన్నారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్‌పి జి.కృష్ణకాంత్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేసు విచారణ వేగవంతం చేశారన్నారు. జగనన్న కాలనీ ప్రాంతంలో నిందితులు ఉన్నారన్న పక్కా సమాచారం రావడంతో పోలీసులు వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెన్నానదీ తీర ప్రాంతంలో జరిగిన యేటి పండగ రోజు గాలిపటాలు ఎగురవేస్తున్న సమయంలో ఏర్పడిన చిన్నపాటి వివాదమే ఈ హత్యకు దారితీసిందన్నారు. గాలిపటాలు ఎగురవేస్తున్న సమయంలో దోనిపర్తి అజయ్‌కుమార్,మృతుడు కోడూరు కళ్యాణ్‌లు ఘర్షణ పడిన సమయంలో ఒకరినొకరు చంపుతామంటూ బెదిరింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈ క్రమంలో అప్పటి నుంచి ప్రధాన నిందితుడైన దోనిపర్తి అజయ్‌కుమార్‌పై దాడి చేసేందుకు పలుమార్లు అనుసరిస్తుండంతో ఎక్కడ తనను చంపుతాడో అన్న భయంతో అజయ్‌కుమార్ మిగిలిన స్నేహితులతో కలిసి కోడూరు కళ్యాణ్‌ను చంపేందుకు వ్యూహం పన్నారన్నారు. ఈనెల 8న ముగ్గురు నిందితులు రెక్కి నిర్వహించగా మిగిలిన ముగ్గురు నిందితులు కత్తులతో రెండు బైక్‌లపై వచ్చి విచక్షణారహితంగా దాడికి పాల్పడి పారిపోయినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడుగా ఉన్న దోనిపర్తి అజయ్‌కుమార్ తన చిన్న తనంలో ఓ హత్యకేసులో జైలుకు వెళ్లి వచ్చినట్లు గుర్తిం చామన్నారు. కేసులో నిందితులను అదుపులోకి తీసుకేందుకు ప్రతిభను కనపరిచిన నవాబుపేట పోలీసు స్టేషన్ సిఐ షేక్ అన్వర్‌బాషా, ఎస్‌ఐలు షేక్ రహిమాన్, కె.శివయ్య, వారి సిబ్బందిని ఎస్‌పి జి.కృష్ణకాంత్ అభినందించారన్నాం



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు

:సిఎం నారా చంద్రబాబు నాయుడు 15ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగముగా కందుకూరు వస్తున్నారు. బుధవారం కందుకూరు ఆర్‌డొఒ ఆఫీస్ లో కలెక్టర్ ఓ ఆనంద్ ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ కష్ణకాంత్ అధికారులతో సమావేశం నిర్వహించారు.. టి ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీ లోని హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటులో భాగంగా పట్టణంలోని టిట్కో ఇళ్ల సముదాయ ప్రాంతాన్ని, వాసవి నగర్ ప్రాంతాలను పరిశీలించారు.పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎఎంసి ఆవరణంలో కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎస్పీ కష్ణ కాంత్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ ,అధికారులు సభా వేదిక, పార్కింగ్ స్థలం, పోలీస్ భద్రత పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. దూబగుంట వద్ద గల వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రాంతాన్ని కూడా వీరు పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష, డిఎస్‌పి బాలసుబ్రమణ్యం, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య ఉన్నారు.



ఏర్పాట్లగురించి ఎంఎల్ఏ ఇంటూరికి వివరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి



జిల్లా అధికారులతో కలిసి సిఎం పర్యటించే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రతి నెల మూడో శనివారం నిర్దేశించిన 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణలో వారిని భాగస్వాములు చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ సూచించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుధ్య సిబ్బందిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. హెూం కంపోస్ట్ ద్వారా ఇళ్లలోనే ఎరువును తయారుచేసి చెట్లకు ఉపయోగించుకునే విధానం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

సిబిఐ విచారణకు సిద్ధమా..

'సోమిరెడ్డి'కి 'కాకాణి' సవాల్

ప్రజాశక్తి-నెల్లూరు

సోమిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో 2016లో రామదాసు కండ్రికలోని పేదల భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి, రైతుల నుండి ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని సోమిరెడ్డి జేబులో వేసుకున్నాడని, ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ సంస్థ సిబిఐ ద్వారా చంద్రబాబునాయుడు విచారణ జరిపించగలడా అని ఉమ్మడి జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీడియా ద్వారా ప్రశ్నించారు. బుధవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ టిడిపికి మద్దతుగా ఉన్న పత్రికల్లోనే సోమిరెడ్డి అక్రమాల గురించి ఆనాడూ కథనాలు పుంకాలు పుంకాలుగా ప్రచురితం అయ్యాయన్నారు. సోమిరెడ్డి తనను రాజకీయంగా ఎదుర్కోలేక తనపై, నా కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేస్తూ, అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఆరోపించారు. తనపై సోమిరెడ్డి 17 విజిలెన్స్ ఎంక్వైరీలు వేయించాడు..ఏ ఒక్కటి రుజువు చేయలేక, ప్రస్తుతం తప్పుడు కేసులు పెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడని తెలిపారు. సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడు పెట్టించే కేసులకు తాను భయపడే ప్రసక్తే లేదన్నారు. సోమిరెడ్డి అవినీతి..అక్రమాలపై ప్రశ్నించడంలో తగ్గేదేలే అన్నారు. సర్వేపల్లిలో క్రిబ్కో పరిశ్రమ వెళ్లిపోవడానికి సోమిరెడ్డి అవినీతియే కారణమని, సర్వేపల్లిలో పరిశ్రమల ద్వారా వచ్చే ఉపాధి కన్న, సోమిరెడ్డికి వచ్చే కమిషన్లపైనే దృష్టి పెట్టారన్నారు. విమర్శించారు. ఆ పార్టీ నాయకులు ఉన్నారు.



చర్చి నిర్మాణానికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి-కందుకూరు : మండలం మోపాడులో నూతనంగా నిర్మిస్తున్న ప్రార్థనా మంది రానికి తెలుగుదేశం పార్టీ నాయకుడు రెబ్బవరపు మాల్యాద్రి కందుకూరు నియో జకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా బుధవారం చర్చి నిర్వాహకులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు అందజేసిన రెబ్బవరపు మాల్యాద్రిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నాయకులు రావుల రవి ఇతర నేతలు పాల్గొన్నారు..



ఎంఎల్ఏ ద్వారా విరాళం ఇస్తున్న రెబ్బవరపు మాల్యాద్రి

అక్షరాస్యతను పెంచాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - లింగసముద్రం : గ్రామాల్లో మహిళలందరినీ అక్షరాసులుగా తీర్చిదిద్దేలా అందరూ పని చేయాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీని వాసులు చెప్పారు. బుధవారం ఆయన స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఉల్లాస్ అక్షరవెలుగు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అక్షరవెలుగు కేంద్రాల ద్వారా మహిళలందరూ అక్ష్యరా స్యులుగా తయారు చేయాల్సిన బాధ్యత విఒఎలపై ఉందన్నారు. లింగసముద్రం మండలంలో ఉపాధి హామీ మస్టర్లలో ఎక్కువ మంది మహిళలు వేలిముద్రలు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం సింహాద్రిరావుఎపిఒ సమీర్ భాషా, పీల్డు అసిస్టెంట్‌లు,విఒఎలు వెలుగు కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు నారాయణమ్మ,మాధవ,మాధవరావు,అర్చన ఉన్నారు.

ఖాళీ స్థల యజమానులకు నోటీసులు

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్య తేజ వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 41 వ డివిజన్ పరమేశ్వరి నగర్,రాజీవ్ గహకల్ప పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారుకార్పొరేటర్ విజయలక్ష్మి, నెల్లూరు నగరపాలక సంస్థ యస్.ఈ రామ్మోహన్ రావు,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య ఉన్నారు.

విద్య సామగ్రి వితరణ

ప్రజాశక్తి-నెల్లూరు : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది ఖాతాదారులకు మెరుగైన సేవలం దించడంతోపాటు కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్‌ఆర్)లో భాగంగా రంగనా యకులపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు రూ. 5లక్షలా 87 వేల 456 విలువ చేసే విద్యాసామాగ్రి వితరణగా అందజేశారు.ఒక రేకుల షెడ్డు, 5 కంప్యూటర్లు, ప్రింటర్, 5 కంప్యూటర్ల టేబుల్స్, 14 కుర్చీలు, 3 ప్యాన్లు, పాఠశాల సిబ్బందికి 4 టేబుల్స్ , విద్యుత్తు గంటను అందజేశారు. బుధవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ శేషగిరి, సురేష్, ఎం.మిశ్రమ్, హెచ్‌ఆర్ లక్ష్మిప్రసన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కల్పనాదేవి ఉన్నారు.



పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

మండలంలోని చిమిడితిపాడు , పొట్లూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలు స్తోంది కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ప్రతి రైతు ఈ నెల 28 తేదీ లోపల విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని సూచించారు. గ్రామ నాయకులు, రైతులు ఉన్నారు.

ఎల్‌ఐసిలో నియామకాలు చేపట్టాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. ఎల్ఐసిలో క్లాస్-3, క్లాస్-4 ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలని, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు గుర్తింపు ఇవ్వాలని ఆత్మకూరు సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌కు బ్రాంచ్ యూనియన్ ఆధ్వర్యంలో అందరూ కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ యూనియన్ కార్యదర్శి శ్యామ్‌ప్రభాకర్ మాట్లాడుతూ పాలసీదారుల ప్రీమియంపై జిఎస్‌టి వెంటనే రద్దు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో బ్యారర్ సాయితేజ, నందగోపాల్, రమాదేవి, అందరూ కలిసి కార్యక్రమం జయప్రదం చేశారు.

కౌలురైతులకు చట్టం అవసరం



ప్రజాశక్తి-కావలి : కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం సమగ్రమైన కౌలు చట్టం తేవాలని ఎపి కౌలురైతుల సంఘం పిలుపు మేరకు కావలి తహశీల్దారు పి.శ్రావణ్ కుమార్‌కు ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బలిజేపల్లి మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, భూ యాజమానితో ప్రమేయం లేకుండానే వాస్తవ సాగుదారులకు గుర్తించి కౌలుగుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. వ్యవసాయ సంక్షోభం నుంచి కౌలు రైతులకు రక్షించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు కౌలు రైతులకు సమగ్రమైన చట్టం చేయాలని కోరారు. కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఇరుగ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని బండారుపల్లి గ్రామంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న భూ వివాదంలో బుధవారం ఘర్షణ చోటు చేసుకుంది. వివరాల మేరకు.. వైసిపికి చెందిన సుధాకర్, కృష్ణయ్య, టిడిపికి చెందిన తిరుపాలు అనే వ్యక్తుల మధ్య గత కొంతకాలంగా భూ వివాదం జరుగుతుంది. ఈ నేపథ్యంలో సుధాకర్ కోర్టును ఆశ్రయించి భూమికి స్టే ఆర్డర్‌ను పొందాడు. అందులో భాగంగా బుధవారం జరిగిన వివాదంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో వైసిపికు చెందిన సుధాకర్ అనే వ్యక్తికి తలకు గాయాలయ్యాయి. దాంతో గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. పోలీసులు గ్రామానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

ఆధార్ తప్పనిసరి..



మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రభుత్వ లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా ఆధార్ గుర్తింపు అవసరమని నెల్లూరు మేయర్ స్రవంతి అన్నారు. బుధవారం మండలంలోని కొరుటూరు గ్రామంలో ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధార్ క్యాంపును ఆమె ప్రారంభించారు. అనంతరం స్థానిక గిరిజనకాలనీ ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించే విధంగా స్థానిక గిరిజన నేతలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులంతా ఈ ఆధార్ క్యాంపును ఉపయోగించుకోవాలని సూచించారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. గిరిజనుల అభ్యున్నతికి పాటుపడుతున్న గిరిజన నేతలు బి.ఎల్.శేఖర్, ఎండేటి సురేంద్రలను అభినందించారు. కార్యక్రమంలో కాసా రాధాకృష్ణయ్య, ఎంపిటిసి శ్రీనివాసులు రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల విద్యా వనరుల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు పొందిన ఎంఇఒలు ఎం.జయమ్మ, నరసింహారావును ఉపాధ్యాయ బృందం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ అవార్డు అనేది అలంకారం కాదని వృత్తి పట్ల అంకిత భావం కలిగి అందరిని కలుపుకుంటూ ముందుకు పోవడం వల్ల మండలానికి గుర్తింపు వచ్చిందన్నారు. బోగోలు మండలం అంటే బెస్ట్ అనే వ్యక్తులను రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురాగాలమని తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఇరువురిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొండ బిట్రగుంట మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దులూరి ప్రసాద్‌రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లోడ్ రాజు పాల్గొన్నారు.

15న 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు 15వ తేదీన మూడవ శనివారం సందర్భంగా స్వచ్ఛఆంధ్ర - స్వర్ణఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సోక్ పిట్స్ నిర్మాణం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు, కమ్యూనిటీ శానిటేషన్ సెంటర్స్, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిణి నియమించినట్లు, వారి ఆధ్వర్యంలో పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో చేపట్టిన పనులను, స్థానిక ప్రజా ప్రతినిధులను, వార్డు మెంబర్లను, స్థానిక పంచాయతీ సిబ్బందిని, గ్రామ సచివాలయ సిబ్బందిని, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందిని, సమన్వయం చేసుకొని కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చిరమణ గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థినులకు, సంగం సర్కిల్ సిఐ వేమారెడ్డి ఆధ్వర్యంలో మహిళలపై జరిగే నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ అన్ని స్కూళ్ల విద్యార్థులకు ఆన్‌లైన్ చీటింగ్ గురించి, రోడ్డు ప్రమాదాల గురించి, అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్న సందర్భంగా అందులో భాగంగా ఈరోజు ఈ పాఠశాలకు విచ్చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, మహిళా పోలీస్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన చేయకూడదు..

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదని అల్లూరు ఎంపిడిఒ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామం కార్యక్రమంలో భాగంగా బుధవారం బోగోలు పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని, బేతనిపేట గ్రామంలో ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్రబాబు, ఎంఆర్‌సి పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి జహీర్ పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై పర్యవేక్షణ



ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రైతు విశిష్ట నెంబర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి, ఎడిఎ శేషగిరి, ఎడిఎ నర్సోజీరావు పర్యవేక్షణ చేపట్టారు. బుధవారం మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో వారు పర్యటించి వారు మాట్లాడుతూ ప్రతి రైతు తమ ఆధార్‌కార్డు, పొలం పాస్‌బుక్కు, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోను తీసుకొని తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ ఉద్యాన సహాయకులతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఇచ్చి వ్యవసాయ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్, ఎఇఒ వినోద్, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

రక్తదానం.. సామాజిక బాధ్యత



ప్రజాశక్తి-కావలి : స్వచ్ఛంద రక్తదానం సామాజిక భాధ్యత అని జిల్లా ప్రజా రవాణ అధికారి మురళీబాబు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో గ్యారేజ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ప్రజా రవాణాధికారి (రీజియన్ మేనేజర్) మురళీబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నెల్లూరు, కందుకూరుల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించామని, కార్మికులు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు. రక్తదానం రోడ్డు ప్రమాద భాదితులకు ప్రాణదానమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కావలి డిపోలో అధిక సార్లు రక్తదానం చేసిన పేరం సుబ్బారావు, కె రవికుమార్, శ్రీనివాసులు రెడ్డి, జరిగిన శిబిరంలో 16వ సారి రక్తదానం చేసిన ఆర్‌టిసి ఉద్యోగి కుమారుడు డాకారపు నచికేత్‌లను మురళీబాబు అభినందించారు. ఈ శిబిరంలో దాదాపు 100మంది రక్తదానం చేశారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) మారంరెడ్డి కల్పనారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఖాజా మొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఎం.రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఉద్యోగసంఘం నాయకులు టి.రఘునాథరెడ్డి, పి.చెంచురామయ్య, వెంకటేశ్వర్లు, విజయంబాబు, కెవి రమణయ్య తదితరులున్నారు.

కార్పొరేట్లకు అనుకూల బడ్జెట్

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వామపక్ష నేతల వ్యాఖ్య



మాట్లాడుతున్న వామపక్షాల నేతలు

ప్రజాశక్తి-కావలి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చేందుకు అనుకూలంగా మాత్రమే ఉందని, బడ్జెట్లో ప్రజల కొనుగోలు శక్తి పెంచే ఏ ఒక్క పథకం కూడా లేదని వామపక్షాల నేతలు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై రాష్ట్ర వామపక్ష పార్టీల పిలుపుమేరకు బుధవారం సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదానీ, అంబానీల వంటి బడా కార్పొరేట్ల సంస్థలకు అధిక లాభాలు కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. బీమారంగంలో కూడా ప్రయివేటు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతుందన్నారు. గ్రామీణ ఉపాధి పనులకు తగిన నిధులు బడ్జెట్లో కేటాయించలేదన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిధుల ఊసే లేదన్నారు. అధిక ధరలు అదుపుకు కానీ, కార్మిక వేతనాలు పెంచేందుకు రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పించే బడ్జెట్ మాత్రం కాదన్నారు. ఇది ప్రజా, రైతు,కార్మిక,వ్యతిరేక బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ, రౌండ్ టేబుల్ సమావేశాలు, నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, సిపిఐఎంఎల్ ఎల్.లక్ష్మీరెడ్డి, పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, సిపిఎం నాయకులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జెండా ఆవిష్కరణ



సిపిఎం జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు సయ్యద్ అస్లాం బుధవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా రైతుసంఘం నాయకులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ సిపిఐ(ఎం) శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పోరాటాలు కొనసాగిస్తున్నామని, భారతదేశంలోని పాలకవర్గమైన ప్రభుత్వం పెద్దపెద్ద కార్పొరేట్లకు అనుకూలంగా అదానీకి, అంబానీకి, 200 కుటుంబాలకు భారత సంపదను కొల్లగొట్టి పంచిపెడుతుందని, రైతులకు గానీ, వ్యవసాయ కూలీలకు గానీ, ఎటువంటి ఆదాయం లేకుండా చేసిందని విమర్శించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా రైతు వ్యతిరేక బడ్జెట్, వ్యవసాయ కూలీలకు సంబంధించి కూడా వ్యతిరేక బడ్జెట్, కార్మిక వర్గ వ్యతిరేక బడ్జెట్ అని ఆయన వ్యాఖ్యానించారు. గత 40యేళ్ల నుంచి ఎఎస్‌పేట మండలంలో సిపిఎం కొనసాగుతూ ఉందని, ఇళ్ల స్థలాల పోరాటం చేశామని, అలానే రైతుల కోసం పోరాటం చేశామని ఈ పార్టీ మళ్లీ పూర్వ వైభవంలోకి కొనసాగేందుకు పార్టీ జెండాను ఎఎస్‌పేట మండలం పరిధిలోని నగరాఖాన్ సెంటర్లోని నగర నడిబొడ్డున పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎక్కడైనా రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటి కోసం తాము పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని వాగ్దానం చేశారు. అనంతరం అమరవీరులకు, జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు దిలియాజ్, సిపిఎం నాయకులు ఖాజా రహమతుల్లా, సలాం, తదితరులు పాల్గొన్నారు.

తోటి విద్యార్థులపై బ్లేడుతో దాడి

- ముగ్గురికి గాయాలు



ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి తోటి విద్యార్థులపై బ్లేడుతో దాడి చేసిన ఘటన వెలుగు చూసింది. వివరాల మేరకు.. బుధవారం పాఠశాలలో 9వ తరగతి గదిలో ఉపాధ్యాయుడు విద్యార్థుల హాజరు తీసుకున్న తర్వాత బెంచ్‌పై తలెత్తిన వివాదంతో ఓ విద్యార్థి తనతో తెచ్చుకున్న బ్లేడుతో తోటి విద్యార్థులపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో ఒక విద్యార్థికి తీవ్రంగా గాయాలు కావడంతో ప్రధానోపాధ్యాయులు బాలకేశవులు గాయపడిన విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు. మరో ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన విద్యార్థికి ఆరు కుట్లు వేశారు. ఈ ఘటనపై ప్రధానోపాధ్యాయులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన ప్రాంతాన్ని చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



'ఎంఎస్ఆర్' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీ మహేంద్ర ఇన్ఫోటెక్ వారి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికలకు ఎంఎస్ఆర్ కళాశాల చెందిన 23మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎం.సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు ప్రతిసంవత్సరం ప్రాంగణ ఎంపికలకు అవసరమైన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగును విశిష్ట అనుభవం కలిగిన వారిచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అందువల్లే ఇంతమంది విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి ఘనపరిచి మహేంద్ర ఇన్ఫోటెక్ కంపెనీకి ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేయనున్న విద్యార్థులు కూడా తమ కళాశాలలో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎంపికైన వారిని కళాశాల డైరెక్టర్ డి.ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామ్మోహన్, డి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి




అర్జీ ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలని కల్పించాలని మండల రైతుసంఘం నాయకులు షేక్.దిలియాజ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కౌలురైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి పాల్గొని మాట్లాడుతూ మండలంలో వరి ధాన్యం రూ.10,000 ఎకరాలు ధాన్యం పండించిన, డిసెంబరు, జనవరిలో వచ్చిన వాతావరణ మార్పుల వల్ల, పంట దిగుబడి తగ్గిందని సక్రమంగా రాలేదని, చాలావరకు దిగుబడి తగ్గిందని తెలియజేశారు. మార్చి మొదటి వారంలో వరి కోతలు వచ్చే పరిస్థితి ఉందని ఇప్పటినుండి దళారులు తక్కువ ధరలకు కొనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కావున ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.19,750, ఏ2 గ్రేడ్ ధాన్యానికి రూ.19,520 ప్రకటించిందని, ఇది స్వామినాథన్ కమిషన్‌కు లోబడి లేదని తెలిపారు. కావున తహశీల్దారు కొనుగోలు కేంద్రాలను పెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అర్జీ రూపంలో సమర్పించామని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్, నాయకులు షేక్ ఖాజా రహమతుల్లా, సలాం తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలి



వినియోగంలో లేని వాటర్‌ప్లాంట్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట పంచాయతీ పరిధిలోని మజరా గ్రామమైన గండువారిపల్లి శివారుప్రాంతంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలని, సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్ సుజల ప్రవంతి అనే పథకంతో కేవలం రూ.5కే కార్డు ద్వారా నీటిని అందించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఎఎస్‌పేటలో, మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఏర్పాటు చేసిన, మినీ వాటర్ ప్లాంట్లు సెప్టెంబర్ చేసి, ఆయా గ్రామాల ప్రజలకు కేవలం రూ.5 నీటిని అందించే వారిని, కొద్దికాలం తర్వాత అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, కాంట్రాక్టర్లు సకాలంలో కరెంటు బకాయిలు చెల్లించలేదని, విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో, ఆ ప్లాంట్లు నిరుపయోగంగా మారిపోయాయని, ఇకనైనా ఈ విషయాన్ని కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ఉన్నతాధికారులు, మండల అధికారులు గుర్తించి, ప్లాంట్లను వినియోగంలోకి ఇచ్చి, రూ.5కే నీళ్ళ అందించాలని, ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కొత్త కొత్తగా పల్లె ప్రాంతాల్లో, మండల పరిధిలో, కొందరు వ్యక్తులు ప్లాంట్లు నిర్మించుకొని, ఒక్కొక్క గానూ రూ.15 వసూలు చేస్తూ, పేదవారి నడ్డి విరుస్తున్నారని తెలిపారు. కావున ఈ విషయాన్ని, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, దిలియాజ్, సలాం, ఎస్‌డి అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, గ్రామస్తులు, వార్డ్ మెంబర్లు, యువకులు, పేదప్రజలు కోరుకుంటున్నారు.

అళహరి రామకృష్ణ దాతృత్వం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం కచ్చేరిమిట్ట నివాసులు, సంయుక్త సేవాసంస్థ సభ్యులైన అళహరి.రామకృష్ణ, ఆయన మామయ్య గోదావరి. బాబూరావు జ్ఞాపకార్థంగా సంస్థ కార్యాలయంలో బుధవారం చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేసిన దాత అళహరి.రామకృష్ణకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఆధార్ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రంలో సాంకేతిక లోపాన్ని పరిష్కరించామని ప్రజలు ప్రతిఒక్కరూ ఆధార్ సేవలను వినియోగించుకోవాలని డిజిటల్ అసిస్టెంట్ సురేంద్ర తెలిపారు. కావున మండల పరిధిలోని ప్రజలు ప్రతిఒక్కరు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కొండ మీద కొండూరు, కుప్పూరు పాడు గ్రామ పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారిణి టి.రజిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ పాల్గొని రైతు రిజిస్ట్రేషన్లు ప్రతిఒక్క రైతు చేయించుకోవాలని, ప్రభుత్వ రాయితీలు ఈ-రిజిస్ట్రేషన్ నెంబర్ల ద్వారానే అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 25వ తేదీలోపు చేయించుకోగలరని, అదేవిధంగా ప్రతి పైరును ఈ-పంట చేయించి, ఈ-కెవైసి చేయించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎఇఒ కె.చిరంజీవి, విఎఎ సాయినాథ్, రైతులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన



ప్రజాశక్తి-సీతారామపురం

నేటికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతుందని, రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నామని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల వైసిపి పరిపాలనను ప్రజలు అంగీకరించ లేదని, కూటమిపై విశ్వాసం ఉంచి భారీ మద్దతు ఇచ్చారన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 1వ తేదీ అయితే 30, లేదా 31 తేదీన ఇవ్వడమనేది గొప్ప విషయమని తెలిపారు. రోడ్ల నిర్మాణం కూడా త్వరితగతిన ప్రారంభం చేసి ముగించడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న పాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేశామని తెలియజేశారు.

పాఠశాల భవనం ప్రారంభం



పాఠశాల భవనం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వెంకటకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని నార్త్ ఆములూరు గొల్లపాలెంలో ఉన్న చైల్డ్ ఆశ్రమంలో అమరా బచ్చు చారిటబుల్ ట్రస్ట్ వారిచే నిర్మించబడిన నూతన పాఠశాల భవనాన్ని ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బచ్చు కృష్ణకుమార్ ఆయన సతీమణి సంధ్య చేతుల మీదుగా బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులకు చైల్డ్ ఆశ్రమ యాజమాన్యం విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాల భవనాన్ని ప్రారంభించి పాఠశాల గదులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎంఎల్ఎ మాట్లాడుతూ తాము ఎంత సంపాదించినా తమవంతుగా పేద విద్యార్థులకు, అనాథలకు సహకారం అందించాలని ఉద్దేశంతో తమ తండ్రి బచ్చు వెంకట కిష్టయ్య పేరుమీద కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆశ్రమంలో చదువుతున్న పిల్లలకు అనుకూలంగా పాఠశాల భవనం నిర్మించి ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. అలాగే ఎక్కడెక్కడో రైల్వే ట్రాక్‌లపై తిరుగుతున్న పిల్లలను, తల్లిదండ్రులకు దూరమైన పిల్లలను తన వంతుకు చేరదీసి వారిని మంచి మార్గంలో ఉండేలా తీర్చిదిద్దుతున్న చైల్డ్ ఆశ్రమ వ్యవస్థాపకులు రామచంద్ర శరత్ బాబు ఈ సమాజంలో ఉండాల్సిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కృష్ణకుమార్ మాట్లాడుతూ అనాథ పిల్లలను చెడు మార్గంలోకి పోనివ్వకుండా వారిని చేరదీసి మంచి విద్య అందిస్తూ వారిని అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దుతున్న శరత్‌బాబుకు తమవంతుగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ భవనాన్ని నిర్మించి ఇచ్చామని తెలిపారు. చైల్డ్ ఆశ్రమం వ్యవస్థాపకులు శరత్ బాబు మాట్లాడుతూ ఈరోజు తల్లిదండ్రులకు దూరమైన పిల్లలను ఎంతమందికి ఆశ్రయం ఇవ్వగలిగామంటే ఎంతోమంది సహాయ సహకారాలతోనే సాధ్యమైందని తెలిపారు. ఇలాంటి సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికీ తమ ఆశ్రమం తరపున కృతజ్ఞతలను తెలియజేస్తున్నామన్నారు. బచ్చు వెంకట కిష్టయ్య పేరుపై 9వ తరగతి రూములు, ఒక లేబోరేటరీ, కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూమ్, హెడ్మాస్టర్ రూమ్, రికార్డు రూమ్, రెండు హాలుతో కూడిన బిల్డింగ్‌ను వారి తండ్రిపేరు మీద సుమారు కోటి 18 లక్షల రూపాయలతో పాఠశాల భవనాన్ని నిర్మించి ఇచ్చిన బచ్చు కృష్ణ కుమార్ ఆయన సతీమణి సంధ్యా గొప్ప మనసున్న వ్యక్తులు అని, లన్నారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు బీద గిరిధర్, డాక్టర్ సాగర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, రేబాల శంకర్ రెడ్డి, ఊటు శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రత్తయ్య పాల్గొన్నారు.

పొదుపు సిబ్బందికి శిక్షణ



ప్రజాశక్తి-ఉదయగిరి

పొదుపు సంఘాల గ్రూపు సభ్యులకు సెంట్రల్ పాలసీ ఒకే విధానంపై శిక్షణపై ఎపిఎం ఖాజా రహంతుల్లా ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమ భాగంగా బుధవారం శ్రీనిధి మేనేజర్ పొదుపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు సంఘాల సంస్థలపై ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సెంట్రల్ ఒకే పాలసీపై గ్రూప్‌సభ్యులు ఎంతమంది ఉండాలి.. విఒఎలు అంటే ఏమిటి ఎంఎస్ అంటే ఏమిటి.. నూతన పాలసీ విధానం ఏ విధంగా నడుస్తుంది.. అనే తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఇకనుండి పొదుపు సంఘాల ద్వారా జరిగే ప్రతి ఆర్థిక లావాదేవీలు ఈ యాప్ ద్వారా నిర్వహించాలని వారికి పలు సూచనలు చేశారు. ఎంఎస్ అధ్యక్షురాలు ప్రేమకుమారి కోశాధికారి మహబూజాని, సిసిలు, విఒఎ పాల్గొన్నారు.

డార్విన్ పరిణామ సిద్ధాంతంపై అవగాహన



ప్రజాశక్తి-నెల్లూరు : చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతం గురించిన అవగాహన నెల్లూరు ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో బుధవారం సదస్సు నిర్వహించారు. డాక్టర్ కాలేషా, డాక్టర్ శ్రీను నాయక్, డాక్టర్ రఫీ, ఆదిత్య కాలేజీ ప్రిన్సిపాల్, విజయమ్మ, ఎం.వి.చలపతి, మాదాల రాము, సరోజ, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జెవివి సన్నాహక సమావేశం



ప్రజాశక్తి-కావలి

జాతీయసైన్స్ దినోత్సవాన్ని పురస్కరించు కొని రవినర్సింగ్ హోమ్‌లో కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల సన్నాహక విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పి.శివప్రసాద్ మాట్లాడుతూ జెవివి ఆశయాలు చిన్నప్పటి నుంచి తనకు ఎంతో ఇష్టమని, అందుకని 28వ తేదీన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగబోవు సైన్స్ సంబరాలలో తనవంతు సాయంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని తెలియజేశారు. సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించి, సైంటిఫిక్ టెంపర్ను పెంపొందిస్తున్న జన విజ్ఞాన వేదికకు తన సంపూర్ణ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ సన్నాహక సమావేశంలో జాతీయ సైన్స్ దినోత్సవానికి సంబంధించి భవిష్యత్తు కార్యాచరణ గురించి, సైన్స్ పోటీల తేదీల ఖరారు గురించి, నిధుల సమీకరణ గురించి, కార్యక్రమాల పని విభజన గురించి, చర్చించి, తీర్మానించినట్లు అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు తెలియజేశారు. అదేవిధంగా ప్రోత్సాహక బహుమతుల ప్రదాత డాక్టర్ పి.శివప్రసాద్‌కు జనవిజ్ఞాన వేదిక తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కావలి పట్టణ జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరెడ్డి. హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జెవివి సీనియర్ నాయకులు ఆకుల. రమణయ్య, ఉపాధ్యక్షులు కె.హరినారపురెడ్డి, శ్రీకర్ల. వెంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, సహాయ కార్యదర్శి సి.శారద, కె.జాన్, గాదిరెడ్డి.మురళీకృష్ణ, బండికోటి. చలపతిరావు, గుణదల.శివయ్య, కార్యవర్గ సభ్యులు పి.వి.న్. సుధాకర్ రావు, వి.మల్లికార్జున రావు, డాక్టర్ పి.శివప్రసాద్, మండవ. వెంకట రమణయ్య, దామిశెట్టి. సురేంద్రనాథ్, జె.వి.వి. శ్రేయోభిలాషి కొల్లా మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

నార్త్ రాజుపాలెంలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-కొడవలూరు: మండలంలోని నార్త్ రాజుపాలెంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.సుజాత మాట్లాడుతూ పంట సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతు తన పేరు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతు ధాన్యం కొనుగోలు ద్వారా తమ ధాన్యాన్ని అమ్ముకోవడం వీలవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నటువంటి రైతు విశిష్ట నెంబర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం సొంత పొలం ఉన్న రైతు తన ఆధార్ పొలం పాస్‌బుక్ ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకుని తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. దీని ద్వారా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే వ్యవసాయ పథకాలు వర్తిస్తాయన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సిహెచ్ఎస్ లక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి పి వెంకట్రావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ డి.శివజ్ఞాన పాల్గొన్నారు.

రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని కోవూరు పంచాయతీ ప్రస్తుతం జరుగు తున్న రీ సర్వే కార్యక్రమానిక్న పారదర్శకంగా నిర్వహించేలా సంబంధిత విఆర్ఒలు, సర్వేయర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సర్వే చేపడుతున్న బృందం నాలుగు రోజులు ముందుగానే ఆ సర్వే నెంబర్లలోని రైతులకు పూర్తి సమాచారం ఇచ్చి ఈ సర్వేకు సంబంధించి వారికి ఏమైనా సందేహా లుంటే వాటిని నివృతి చేసేలా చూడాలన్నారు. సర్వే కార్యక్ర మాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలన్నారు. ఎక్కడా ఏ విషయంలో కూడా నిర్లక్ష్యం చూపరాదని ఈ సందర్భంగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నిర్మలా నందబాబా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, విఆర్ఒలు ఉన్నారు.

ఘనంగా జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉలవపాడు : 36వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉలవపాడులోని ట్రక్ ఆటోయూనియన్, ఆటో డ్రైవర్ కార్మికులకు రహదారి భద్ర పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మండల ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క ఆటో కార్మికుడు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా తూచా తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ఆటోలో పరిమితిని మించి ప్రయాణికులను తీసుకొని వెళ్లవద్దని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయ రాదని, ఆటో నడుపు వారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండవలెనని తెలిపారు. కందుకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు. ఆటో నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా ఆటో ధ్రువ పత్రాలను, ఫిట్నెస్, పర్మిట్ చెల్లుబాటులో ఉండే విధంగా ఎప్పటికప్పుడు చూసుకోవాలని తెలిపారు. ఆటో కార్మికులు మీ వాహన సంబంధించిన ఏ సమస్యలున్న నేరుగా మా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం గురించి సంప్రదించి మీ వాహనం సంబంధించిన పనులు చేయించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రికార్డు యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు బ్రిడ్జికి మరమ్మతులు..


మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సిపిఎం నాయకులు చేపట్టిన పోరా టంతో అధికారులు దిగి వచ్చారు. ఆఘమేఘాలపై బ్రిడ్జి మరమ్మతులు చేపట్టారు. వివరాల్లోకి వెళితే...తోటపల్లిగూడూరు మండలం, నరుకూ రు గ్రామం, కోడూరు కాలువ వద్ద చిన్న బ్రిడ్జి కుంగింది. ఈ బ్రిడ్జి మరమ్మతుల విషయంలో ఆర్ అండ్ బి అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వై ఖరి పట్ల సిపిఎం ఆగ్రహం వ్యక్తం చే సింది. ఈ నేపథ్యంలో సిఐటియు కార్యదర్శి మారుబోయిన రాజా ఆ ధ్వర్యంలో పోరాటం చేపట్టడం జరిగింది. దాంతో ఆర్ అండ్ బి అధికా రుల మత్తు వదిలింది. అఘామేఘాలపై వంతెనకు మరమ్మతులు చేపట్టారు. బ్రిడ్జి రిపేర్ పూర్తి కావడంతో వాహనాల రాకపోకలకు, ప్ర జల ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదం తొలగిపోయింది. ఈ సందర్బం గా రాజా మాట్లాడుతూ వంతెన కుంగడంతో ప్రమాద కరంగా మారి వాహనదా రులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వచ్చిందన్నారు. అంతేకా కుండా నెల్లూరు ఆత్మ కూరు బస్టాండ్ నుంచి నరుకూరు మీదుగా పేడూరు, కొలిదిబ్బ, కృష్ణా రెడ్డిపాలెం, కోవెరపా లెం, పాపిరెడ్డి పాలెం, ఇస్కపాలెం, తోటపల్లి, తదితర గ్రామాలకు వెళ్లేం దుకు ఇది ప్రధాన రహదారి అని చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు కూడా ఇదొక్కటే మార్గం. అంతటి ప్రధాన మైన ఆర్ అండ్ బి రోడ్డుపై నిలువెత్తు గొయ్యి ప్రత్యక్షమైతే సం బంధిత శాఖల అధికారుల్లో చలనం లేక పోవడం విడ్డూరమన్నారు. సగం రోడ్డు కూలిపోగా, మి గిలిన సగం రోడ్డు కూడా బీటలు వా రిందన్నారు. ప్రమాదవశాత్తు మిగిలిన ఆ సగం రోడ్డు కూలిపోయి ఉంటే సుమారు 15-25 గ్రామాలకు రా కపోకలు తెగిపోయే పరిస్థితి ఏర్పడి ఉండేదని చెప్పారు. బ్రిడ్జి మరమ్మతుల విషయంలో ఆర్ అం డ్ బి అధికారులు అనుసరిస్తున్న ని ర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆందోళన లు చేపట్టడమే కాకుండా, అధికారులకు వినతి పత్రాలను అందజేయ డం జరిగిందని తెలిపారు. ఏదేమైనా ఎట్టకేలకు ఆర్ అండ్ బి అధికా రులు స్పందించి బ్రిడ్జి రిపేర్ చేయడంతో ప్రమాదం తొలగినట్లైం దని తెలిపారు. కార్యక్ర మంలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, ఆటో యూనియన్ కార్యదర్శి గోపి, వేగూరు శంకర య్య, ఆటో యూనియన్ ట్రెజరర్ శివ, గూడ్స్ షెడ్ షేడ్ ముఠా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.


అక్రమ కట్టడాల తొలగింపులు..


కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

స్థానిక వైఎస్సార్ బస్టాండు సెంటర్‌లో చెన్నూరు రోడ్డులో ప్రధాన సమస్యగా ఉన్న ట్రాఫిక్ ను పరిష్కరించేందుకు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి అరటికాయ బండ్లను తోపుడుబండ్లను బుధవారం పూర్తిస్థాయిలో ఖాళీ చేయించారు.కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు రోడ్డులో ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంవల్ల వాహన దారులు, పాద చారులు పలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలియజేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాదారులు వారి దుకాణాల ముందు పలు వ్యాపారాలు చేసుకుంటున్న తోపుడు బండ్ల వారికి అద్దెకు ఇవ్వడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలుగు తున్నట్లు వెల్లడించారు. వ్యాపారస్తులు మాతో సహకరించకుండా తమ దుకాణాల ముందు తోపుడుబండ్ల వారికి ఎవరైనా అద్దెకు ఇవ్వడం జరిగితే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటా మన్నారు. అరటిపండ్ల వ్యాపారస్తులు తాత్కాలి కంగా మార్కెట్ పక్కన ఉన్న స్థలంలో మార్కెట్ కాంప్లెక్స్ కట్టడాలపై అంతరాయం కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవచ్చని తెలియజేశారు. ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వారం రోజుల పాటు జరగనున్న అక్రమ తొలగింపులపై దుకాణదారులు , వ్యాపారస్తులు, తోపుడుబండ్ల వారు మాకు సహకరించాలని సిఐ శ్రీనివాసులు రెడ్డి కోరారు. ముంబై రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు పలు వ్యాపారస్తులు అక్రమ కట్టడాలను తొలగించాలని తొలగించిన ఎడల వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్ రెడ్డి , పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-రిజిస్ట్రేషన్ తప్పనిసరి..


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రభుత్వ రాయితీలు పొందాలంటే ఈ రిజర్వేషన్ తప్పనిసరిగా చే యించుకోవాలని మండల వ్యవ సాయ శాఖ అధికారి వివి శిరీష రాణి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని పే డూరు, నరుకూరు రైతు సేవ కేం ద్రాలలో పొలం పిలుస్తోంది కార్య క్రమాలు జరిగాయి. ఈ సందర్బంగా వ్యవసాయా ధికారి శిరీష రాణి మా ట్లాడుతూ ప్రతి రైతు రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని సూ చించారు. వ్యవ సాయం శాఖ ద్వా రా అమలయ్యే అన్ని పథకాలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, యంత్ర పరికరాలు, పంట బీమా, పెట్టుబడి రాయితీ తదితరాలు పొందాలంటే ఈ రిజిస్ట్రే షన్ తప్పనిసరి అని రైతులకు తెలియజేశారు. ఈ .రిజిస్ట్రేషన్ ద్వా రా ప్రతి రైతుకు 11 అంకెలతో కూడిన ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులం దరూ ఈ రిజిస్ట్రేషన్ ను రైతు సేవ కేంద్రాల పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఎంఏఓ సూచించారు. త్వరితగతిన రిజిస్ట్రేషన్ పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ఈ మేరకు పేడూరు, నరుకూరు రైతు సేవ కేంద్రాలలో శిరీష రాణి రైతుల కు రిజిస్ట్రేషన్లు చేయించారు. ఈ పంట నమోదు పూర్తి చేసుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం రైతు సే వ కేంద్రాలకు వచ్చే రైతులు తప్పని సరిగా ఆధార్‌తో లింక్ అయిన ఫోన్ నెంబర్, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలిపారు. కార్యక్ర మంలో రైతులు, ఏఈఓ హరిబాబు, నవీ న్, విఏఏ నిరీష, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.



నూతన సాంకేతిక అంశాలపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు: ప్రస్తుతం ఇంజినీరింగ్ విభాగంలో వస్తున్న కృత్రిమ మేదస్సు బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి అంశాలపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ సందిప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఇ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు హైదరాబాద్ న్యూరోక్రాఫ్ట్ సంస్థ ద్వారా గెస్ట్ లెక్చరర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని నూతన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో క ళాశాల సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి. రిసోర్స్ పర్సన్లుగా జహీర్ అహ్మద్, వెంకటసాయిలు వ్యవహరించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా డాక్టర్ ఎన్. సాయి సింధూరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

చెత్త తరలించే విషయంలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి-కోవూరు : గ్రామ పంచాయతీల్లో చెత్తను తరలించే విషయంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చూపరాదని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు పంచాయతీల్లో చెత్తను సక్రమంగా తరలించలేదనే విషయంలో గ్రామస్తులు ప్రజా విజ్ఞప్తుల దినంలో ఫిర్యాదు ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. ఇటువంటి ఫిర్యాదులపై సంబంధిత కార్యదర్శులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీలో పారిశుధ్యానికి సంబంధించి ఒక ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని మండలంలో ఎక్కడైనా బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే వాటిని మెకానిక్ ద్వారా మరమ్మతు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఖర్చు పెట్టాలని సూచించారు. ప్రస్తుతం చేపడుతున్న సర్వేలను మరింత వేగవంతం చేయాలన్నారు. పోతిరెడ్డిపాలెం పంచాయతీలో కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 3వ శనివారం నిర్వహించే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. స్వచ్ఛాంధ్ర యాప్లో చేసిన పనులను అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం పంచాయతీల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.



పలువురు టిడిపి కార్యకర్తలకు పరామర్శ

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని పలువురు టిడిపి కార్యకర్తలను ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పరామర్శించారు.ఆయన వెంట కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి, నాటకరాణి వెంకట్, షేక్ ఫిరోజ్, నల్లపునేని చౌదరి, పాలపర్తి శ్యామ్, చానాటి పెంచలయ్య తదితరులున్నారు.